# ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు

## కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 15 : ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం దుద్యాల మండలం లోని హస్నాబాద్ గ్రామంలో బీఆర్స్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోస్గి మండలంలోని సర్జఖాన్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సిగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా కాంగ్రెస్ గుండాలు పథకం ప్రకారం ప్రచారాన్ని అడ్డుకోవడమే కాకుండా వాహనాలను ధ్వంసం చేయడం, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విచక్షణా రహితంగా రాళ్లు, కర్రలతో మూకుమ్మడిగా దాడులకు దిగినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎవరి ప్రచారం వారు చేసుకోవాలి.. కానీ ఈ విధంగా అడ్డుకోవడం అప్రజాస్వామ్యమన్నారు. ఎన్నికల ప్రచారం లోనే కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యం ఈ విధంగా ఉంటే, అధికారంలోకి వస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందన్నారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా.. ఇది ఇంతటితో ఆపకుంటే తఢాకా చూపిస్తామని హెచ్చరించారు. హస్నాబాద్ గ్రామంలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ నూతన భవనం, పల్లె దవాఖాన వంటి అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు ముక్తార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ : కొడంగల్‌లో రేవంత్‌రెడ్డికి ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగుతున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దౌల్తాబాద్ మండలం లోని నందారం, కౌడీడ్, నర్సాపూర్, నీటూర్, మాటూర్, సురైపల్లి, చెల్లాపూర్, గోకఫస్లవాద్, దేవర్‌ఫస్లవాద్ గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ప్రశాంతంగా ఉన్న కొడంగల్‌ను విద్వేషపూరితంగా మార్చడం తగదన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా తన గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్‌రావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, బీఆర్ఎస్ మండల నాయకులు నరోత్తంరెడ్డి, మడిగే శ్రీనివాస్, మంజూలాల్ తదితరులు పాల్గొన్నారు.


హస్నాబాద్ గ్రామ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## ప్రచార పర్వం..



గండీడ్, నవంబర్ 15 : పరిగి గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతీమారెడ్డి అన్నారు. బుధవారం గండీడ్, రెడ్డిపల్లి, రంగారెడ్డిపల్లి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చంద్రకళ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు గోపాల్, బల్సుర్‌గొండ సర్పంచ్ వనజ, మాజీ జడ్పీటీసీ లక్ష్మమ్మ, నంచర్ల మాజీ ఎంపీటీసీ సువర్ణ, డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, సీనియర్ నాయకురాలు లక్ష్మి, నాయకులు రాంచంద్రారెడ్డి, తిర్మల్‌రెడ్డి, వెంకటేశ్, నాగేశ్, కృష్ణ, వెంకటయ్య, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



కులకచర్ల, నవంబర్ 15 : మండల కేంద్రంలో బుధవారం పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి సోదరి అర్చనా ఆనంద్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మహేశ్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, రాజప్ప, వెంకటయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



పరిగి, నవంబర్ 15 : పరిగిలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. బుధవారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సమద్, శ్రీకాంత్, శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట, నవంబర్ 15 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని బొంరాస్‌పేట మండల ఎన్నికల ఇన్‌చార్జి కరాటే రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని టేకులగడ్డ తండా, గట్టెగాని తండా, దరికింది తండా, ఆపుకుంట తండా, కూబ్యానాయక్‌తండా, సాలిండాపూర్ తండాల్లో వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తాలుకా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు దేశ్యానాయక్, ఎంపీటీసీ సుదర్శన్‌రెడ్డి, పార్టీ నాయకులు విఠల్‌నాయక్, నర్సింహనాయక్, హీర్యానాయక్, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి


గ్రామస్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పూడూరు, నవంబర్ 15 : మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మొద్దని, కారుగుర్తుకు ఓటు వేసి మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎంపీ రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం మంచన్‌పల్లి, మట్టిగూడెం, నిజాంపేట మేడిపల్లి, తుర్కెన్కెపల్లి, రాకంచర్ల, దేవనోనిగూడెం, కెరవెళ్లి, సిరిగాయపల్లి, సోమన్‌గుర్తి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, రైతుబంధు, రుణమాఫీ, కేసీఆర్ కిట్, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే బతుకులు ఆగమై పోతాయన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల, పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారొద్దీన్, సర్పంచ్‌లు ఆంజనేయులు, పెంటమ్మ, యశోద, సత్యనారాయణ, బుచ్చన్న, భాస్కర్‌రెడ్డి, నర్సింహులు, నర్సింహారెడ్డి, సీహెచ్ నర్సింహులు, మధు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


ర్యాలీగా వెళుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

## పరిగి బరిలో 15 మంది అభ్యర్థులు

పరిగి, నవంబర్ 15 : పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో తుది పోరులో 15 మంది అభ్యర్థులు నిలిచారు. పరిగి నుంచి 26 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 11 నామినేషన్లు తిరస్కరణకు గురవగా 15 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్నట్లు అధికారులు తేల్చారు. వారిలో ఎవరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోకపోవడంతో తుది పోరులో 15 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.విజయకుమారి తెలిపారు. పరిగి అసెంబ్లీ స్థానంలో మారుతీకిరణ్ బూనేటి(భారతీయ జనతా పార్టీ), డాక్టర్ తమ్మన్నగారి రామ్మోహన్‌రెడ్డి(ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), కె. మహేశ్‌రెడ్డి(భారత రాష్ట్ర సమితి), ఈ.ఆనందు(బహుజన సమాజ్ పార్టీ), శ్రీశైలం బాయికాని(సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి), భాస్కర్ బేగరి(తెలంగాణ రిపబ్లికన్ పార్టీ), మంగలి నరేశ్(ధర్మ సమాజ్ పార్టీ), మహ్మద్ సలీం(భారత చైతన్య యువజన పార్టీ), మహేశ్‌రెడ్డి బరెడ్డి (అలియెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ), పత్లావత్ గట్యానాయక్(బహుజన్ ముక్తి పార్టీ), ముకుంద నాగేశ్వర్(స్వతంత్ర), బోయిని రాఘవేంద్ర(స్వతంత్ర), దూదేకుల గౌస్(స్వతంత్ర), బేరి రాంచందర్ యాదవ్ (స్వతంత్ర), జి.మల్లేశు గౌడ్(స్వతంత్ర) అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



మహ్మదాబాద్, నవంబర్ 15 : ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లో బుధవారం అడిషనల్ ఎస్పీ సురేశ్ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు పోలీసులకు ఓటర్లు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలోని వెన్నాచేడ్, మన్సుర్‌పల్లి, సల్కర్‌పేట్. గండీడ్, పెద్దవార్వల్, సాలార్‌నగర్, మహ్మదాబాద్, నంచర్ల, గాధిర్యాల్, శేక్‌పల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ ఎస్ఐ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.